ప్రజాశక్తి

మంగళవారం 30 సెప్టెంబర్ 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

వరద నీటిలో పంటలు

- భయాందోళనల్లో కృష్ణా నది పరీవాహక గ్రామాలు
- ఇళ్లలోకి నీరు
- ఉధృతంగా కృష్ణమ్మ ప్రవాహం
- బ్యారేజి వద్ద 6.86 లక్షలకు చేరిన వరద

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

కృష్ణా నది వరద ప్రవాహం ప్రకాశం బ్యారేజి వద్ద 6 లక్షల 86 వేల 074 క్యూసెక్కులకు చేరుకోవడంతో లంక గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పరివాహక ప్రాంతాల్లో ఎగువన కురుస్తున్న వర్షాలకు కృష్ణానదికి వరద పోటెత్తుతోంది. ప్రకాశం బ్యారేజీ నుంచి భారీగా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కృష్ణాజిల్లాలోని ఏడు మండలాల్లో 1634 మంది రైతులకు చెందిన 1087 హెక్టార్లలోని ఉద్యాన పంటలు నీట మునిగాయి. ముంపునకు గురైన వ్యవసాయ పంటలను క్షేత్రస్థాయిలో గుర్తిస్తున్నారు. ఈ క్రమంలో

(మిగతా 2లో)

పులిగడ్డ అక్విడెక్ట్‌ను తాకుతూ ప్రవహిస్తున్న కృష్ణా నది వరద; మోపిదేవి మండలంలో నీటి మునిగిన పంటలు (కింద)

నేడు 'ట్రంప్ ఉగ్రవాద నిర్ణయాలు - మోడీ మౌనం'పై సభ

హాజరుకానున్న బి.వి.రాఘవులు

ప్రజాశక్తి - విజయవాడ : "ట్రంప్ ఉగ్రవాద నిర్ణయాలు - మోడీ మౌనం" అన్నం అంశంపై మంగళవారం సాయంత్రం 6.30 గంటలకు విజయవాడ రాఘవయ్య పార్క్ సమీపంలోనిమాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం (ఎంబివికె)లో సభ జరుగుతుంది. ఈ సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు ప్రసంగిస్తారు.

ఉగండాలో రజత పతకం అందుకుంటున్న ధర్మజ్ఞ

ధర్మజ్ఞ అద్భుత ప్రదర్శన

అంతర్జాతీయ టోర్నీ సింగిల్స్‌లో రజతం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ధర్మజ్ఞ మండపతి ఉగండాలో జరిగిన 2025 బిడబ్ల్యుఎఫ్ కంపాలా ఇంటర్నేషనల్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి, పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ధర్మజ్ఞ మండపతి మాట్లాడుతూ ప్రతి మ్యాచ్ ఒక పాఠంగా నిలిచిందన్నారు. ప్రతి సవాలు ఎదగడానికి ఒక అవకాశంగా ఉంటుందన్నారు. అంతర్జాతీయ టోర్నమెంట్‌లో రజతం గెలవడం తన కల మాత్రమే కాదని, అది రాకెట్ పట్టుకునే ప్రతి యువ ఆటగాడి కల అని అన్నారు. క్రీడాకారులు కషిని నమ్ముకోవాలని, క్రమశిక్షణతో సాధన చేస్తూ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. భవిష్యత్తులో అంతర్జాతీయ టోర్నమెంట్లలో స్వర్ణం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు.

1న సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో వృద్ధుల దినోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పటమట సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో అక్టోబర్ 1వ తేదీ ఉదయం 9 గంటలకు అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం నిర్వహించనున్నట్లు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గొల్లిపర రామమోహనరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పొన్నగంటి సాంబశివరావు అధ్యక్షతన జరిగే సభలో పలువురిని సన్మానించనున్నట్లు తెలిపారు. అరసం కార్యకర్త కొండపల్లి మాధవరావు, అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సూర్యదేవర పాపారావు, కార్యవర్గ సభ్యులు గుత్తికొండ అనంతసింగ్, పోలవరపు ప్రసాద్, నందమూరి దుర్గా మల్లికార్జునరావును సన్మానించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లయోల కళాశాల తెలుగు విభాగం పూర్వ అధిపతి గుమ్మా సాంబశివరావు, కళా పోషకులు గోళ్ల నారాయణరావు, సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత వెన్నా వెల్లభరావు తదితరులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

వరద నీటిలో పంటలు

(మొదటి పేజీ తరువాయి)

పంట నష్టం మరింతగా పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. కృష్ణానది పరివాహక ప్రాంతంలో అరటి, కంద, బొప్పాయి, తమలపాకులు, కూరగాయలు, మల్బరీ తదితర ఉద్యాన పంటలు ముంపునకు గురయ్యాయి. హెక్టారు అరటి సాగుకు రూ.2 లక్షలు, పసుపు, కంద తదితర పంటలకు రూ.2.50 లక్షలకుపైగా, కూరగాయలకు హెక్టారుకు రూ.లక్షకుపైగా సాగు వ్యయం అవుతుంది. భారీగా పెట్టుబడి పెట్టి సాగుచేస్తున్న దశలో పంటలు ముంపునకు గురవ్వడంతో భారీగా నష్టపోయామని రైతులు వాపోతున్నారు. పెనమలూరు మండలంలోని నాలుగు గ్రామాల పరిధిలో 28.50 హెక్టాకర్లలో, కంకిపాడు మండలం మద్దూరులో 8, తోట్లవల్లూరు మండలంలోని ఎనిమిది గ్రామాల్లో అత్యధికంగా 619 హెక్టార్లలో, చల్లపల్లి మండలంలోని నాలుగు గ్రామాల్లో 201, ఘంటసాల మండలంలోని రెండు గ్రామాల్లో 5.80 హెక్టార్లలోని పంటలు ముంపుకు గురయ్యాయి. మోపిదేవి మండలంలో ఏడు గ్రామాల్లో 180.40 హెక్టార్లలో, అవనిగడ్డ మండలంలోని రెండు గ్రామాల్లో 68.80 హెక్టార్లులో పంటలు ముంపుకు గురయ్యాయి. తోట్లవల్లూరు మండలంలోనూ పంటలు ముంపునకు గురయ్యాయి. లంక గ్రామాల ప్రజలను అధికారులు పునరావాస కేంద్రాలకు పడవలపై తరలిస్తున్నారు. మోపిదేవి మండలం కే కొత్తపాలెం, బొబ్బర్లంక, మోపిదేవి వార్పు వద్ద కృష్ణానది వరదతో తోటలు నీటమునిగాయి. కెకొత్తపాలెం గ్రామ దళితవాడలోకి వరద నీరు చేరింది. చల్లపల్లి మండలం రాముడుపాలెం పుష్కర ఘాట్ల మెట్లు పూర్తిగా నీట మునిగి రోడ్డుపై నీరు ప్రవహిస్తోంది.

కుక్కకాటుకు వ్యక్తి మృతి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్ : మొగల్‌రాజపురంలో కుక్క కాటుతో భగిరదీ విశ్వనాథం (48) మరణించాడు. గుహల వద్ద ఈనెల 19న వీధి కుక్క ఆయనను కరిచింది. అదే రోజున ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కుక్కకాటుకు ఇంజక్షన్ చేయించుకున్నాడు. ఆ తర్వాత మరో రెండు డోస్‌లు కూడా పూర్తి చేయించుకున్నాడు. అయినా ఇన్‌ఫెక్షన్ మాత్రం ఆగలేదు. ఆస్పత్రి సిబ్బంది ఈ విషయాన్ని గమనించకపోవడం, తగిన వైద్యం అందించకపోవడంతో ప్రమాదాన్ని మరింత పెంచింది. తీవ్రంగా పెరిగిపోయిన ఇన్ఫెక్షన్‌కు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స చేయించుకుంటూ మరణించాడు. ఆ ప్రాంతంలో విపరీతంగా వీధి కుక్కలు పెరిగిపోవడంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. కార్పోరేషన్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పినా స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విశ్వనాథంకు నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు బాబాబు, కృష్ణ తదితరులు

అంత్యక్రియల్లో పాల్గొన్న సిపిఎం నేతలు

విశ్వనాథం మృతదేహాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు, తూర్పు సిటీ కార్యదర్శి పి.కృష్ణ, నాయకులు పటమట రమేష్‌చంద్ర, దూపం శివకుమార్, ధర్మారావు తదితరులు సందర్శించి నివాళులర్పించారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా బాబూరావు మాట్లాడుతూ నగరంలో వీధి కుక్కల బెడద ఎక్కువైపోయిందన్నారు. ఇప్పటికే అనేక చోట్ల రేబిస్ వ్యాధి బారిన పడి అనేక మంది చనిపోయారని తెలిపారు. రోజువారీ కూలీగా, తోపుడు బండిపై ఉల్లిపాయలు అమ్ముకుని జీవనం కొనసాగించే కార్మికుడు విశ్వనాథం కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుక్క కాటుకు సరైన రీతిలో ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని, వీధి కుక్కలను నియంత్రించాలని కోరారు.

ఇంద్రకీలాద్రిపై పోలీసులతో యాత్రికుల వాగ్వాదం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఇంద్రకీలాద్రిపై సోమవారం పోలీసులు, యాత్రికుల మధ్య వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. దర్శనం కోసం కొండ దిగువకు వెళ్లే రాత్రికి యాత్రికులకు నిర్దిష్ట మార్గాలు సూచించకుండా పోలీసులు ఇష్టానుసారంగా పంపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్గమ్మ సన్నిధిలో తమపై దౌర్జన్యంగా వ్యవహరిస్తున్నారని, దర్శనానికి సరైన ఏర్పాట్లు లేవని మండిపడ్డారు. క్యూ లైన్లను నిలిపివేసి, పోలీసులు తమ సొంతవారిని ఇష్టానుసారంగా దర్శనానికి పంపుతున్నారని ఆరోపించారు. అడుగడుగునా ఆంక్షలతోనే దర్శనం ఆలస్యమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రోటోకాల్ దర్శనాలపై పోలీసులు వర్సెస్ దుర్గగుడి ఉద్యోగులు

ఇంద్రకీలాద్రిపై మూలా నక్షత్రం సందర్భంగా విఐపి దర్శనాలు పూర్తిగా రద్దు చేశారు. అయితే దుర్గగుడి ఉద్యోగులు కొందరు ప్రోటోకాల్ మార్గంలో వారి బంధువులను తీసుకురాగా, పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, ఉద్యోగుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఈమార్గంలో విఐపిలను తప్ప మిగిలిన వారిని అనుమతించబోమని పోలీసులు చెబుతున్నారు.

రిక్షా కార్మికులకు ఆర్థిక సాయం అందించాలి

పోర్టు అనుసంధాన రోడ్డు ప్రణాళికలు మార్చాలి

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

'రిక్షా కార్మికులకు ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని చల్లపల్లి మండల రిక్షా యూనియన్ కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం మచిలీపట్నం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేధిక (మీకోసం)లో వినతిపత్రాలు అందించారు. గత ప్రభుత్వాలు తమకు కొత్త రిక్షాలు ఇచ్చి సాయం చేశాయని తెలిపారు. ప్రస్తుతం రిక్షాలను ఎవ్వరూ పట్టించుకోవడం లేదని, కుటుంబాలు పోషించుకోవడానికి ఆదాయాలు చాలడం లేదని వాపోయారు. యూనియన్ కార్మికులు కాకి బాబూరావు, ఓలేటి వెంకటేశ్వరరావు, చాట్రగడ్డ బసవయ్య, కొల్లూరి కోటేశ్వరరావు తదితరులు వినతిపత్రం అందించారు. మచిలీపట్నం విస్తరణకు దోహదపడేలా పోర్టు అనుసంధాన రోడ్డు ప్రణాళికలు మార్చాలని 216 జాతీయ రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన రైతులు కోరారు. గూడూరు నుంచి హర్షాకాలేజీ పోర్టు రోడ్డు వరకు 2.2 కిలో మీటర్ల అనుసంధాన రహదారిని మచిలీపట్నం విస్తరణకు దోహదపడేలా నిర్మించాలని జి. బాబూరావు, లంకె హరిబాబు తదితరులు వినతిపత్రం అందించారు.

దూరదర్శన్ డిడిగా తారక ప్రసాద్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ దూరదర్శన్ కేంద్రం ప్రాంతీయ వార్త విభాగం సహాయ సంచాలకునిగా భగాతి తారకప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తారకప్రసాద్ ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ అధికారిగా 2000 నుంచి కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖలో వివిధ హోదాల్లో పని చేశారు. ఆయన ఆకాశవాణి న్యూఢిల్లీ న్యూస్ సర్వీసెస్ డివిజన్‌లో సహాయ సంచాలకుడిగా పని చేస్తూ విజయవార్త దూరదర్శన్‌కు బదలిపై వచ్చారు. ఆయన గతంలో నెల్లూరు, శ్రీకాకుళం జిల్లాలో ఫీల్డ్ పబ్లిసిటీ అధికారిగా పని చేశారు. ఆయనకు దూరదర్శన్ ప్రాంతీయ వార్త విభాగం అధిపతి షఫి మహమ్మద్, ఐఐఎస్, దూరదర్శన్ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తారక ప్రసాద్ మాట్లాడుతూ కొత్త టెక్నాలజీని వినియోగించుకుంటూ మానవీయ కోణంలో వార్తలను ప్రసారం చేయడానికి కషి చేస్తానని తెలిపారు.

Court Notice

In the court of the VII Additional Civil judge (SENIOR DIVISION) at Vijayawada
E.P No: 23/2025
In O.S No: 649/2014
Between:-
Majety Satish Kumar.....DHR
VS
Atukuri Venkata Ravamma (Died) & others... JDRs
To, JDR-4 :-
Atukuri Vinod Kumar,
S/o A.Sambasivarao,
R/o D.No.29-6-14,
K.RamachandraRao Road,
Governorpet,Vijayawada-2

పై నెంబరు ఇ.పి లో జె.డి.ఆర్స 1 నుండి 4 పై షెడ్యూలు ఆస్తి నుండి ఖాళీచేయించమని డి.హెచ్.ఆర్ ఇ.పి దాఖలు చేయుగా, 4వ జె.డి.ఆర్. అయిన మీకు నోటీసులు జారీ చేయు నిమిత్తం శ్రీ కోర్టు వారు ప్రత్యామ్నాయ సర్వీసుగా పేపరు ప్రకటన ద్వారా నోటీసు ఆర్డర్ చేసియున్నారు. కావున 4వ జె.డి.ఆర్ ఇ.పి పిటీషన్‌లో ది 07-10-2025 వ ఉదయం గం॥10-30 నిమిషము లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గాని, మీ న్యాయవాది గారి ద్వారా గాని, హాజరై అభ్యంతరములు తెలియ జేయు గలరు. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదరు

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //
వాయిదా తేది: 07/10/2025
ఇట్లు
పిళ్ళా రవి , అడ్వకేట్,
సామారంగ చౌక్ , విజయవాడ-1
సెల్ ఫోన్: 9848110109

CHANGE OF NAME & ADDRESS

I, **BELLAMKONDA SRINIVASA RAO**, S/o **CHINNA VENKATESWARA RAO**, resident of D-No: 13-363, Devudi Cheruvu, Mylavaram Vil., Mylavaram Mandal, N.T.R. District, Pin - 521230, A. P. I have **Indian Passport No. Y4599729**, my wife name was mentioned in my passport as **VENKATA JAMALAMMA BELLAMKONDA**, but my wife name was mentioned in her Aadhar Card (6129 2396 4787) as **BELLAMKONDA VENKATA JAVALAMMA.** So the both names **VENKATA JAMALAMMA BELLAMKONDA** alias **BELLAMKONDA VENKATA JAVALAMMA** are belongs to my wife, belongs to one person, and our address was mentioned in my passport as Door No: C-2-166/A, Venkatapuram Vil., G.Konduru Mdl. N.T.R District, Pin: 521230, A.P. My **Correct Address was D.No. 13-363, Devudi Cheruvu, Mylavaram Vil, Mylavaram Mdl., N.T.R. District, Pin 521230.A.P.**

IN THE COURT OF THE ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISON) AT GUDIVADA
O.S. No. 90/2023

Between :
Chitturi Ranga Mani .... Plaintiff
AND
Boppa Bhanu Praveen ...1st Defendant
Boppa Chaitanya ... 2nd Defendant

పై నెంబరు దావాలోని 1వ, 2వ ప్రతివాదులకు దావా సమన్లు అమలు నిమిత్తం ది. 8-10-2025 తేదీకి వాయిదా వేసినారు. కావున సదరు 1వ మరియు 2వ ప్రతివాదులు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకొన వచ్చును. లేనిచో దావా వారి పరోక్షములో తీర్మానించబడునని ఇందుమూలంగా 1వ మరియు 2వ ప్రతివాదులకు తెలియజేయడమైనది.

వాయిదాతేది : 8-10-2025

మండవ రాజేష్,
గుడివాడ, **పిటీషనర్/వాది తరఫు న్యాయవాది.**
ది.29-9-2025 **సెల్ : 98490 65276**

CHANGE OF SURNAME

I, **GOLLPUDI NAGA VENKA RAJYALAKSHMI** (Old Name), W/o. **GOLLAPUDI PANDU RANGADEV**, Resident of Door No: 12-66-2, Ibrahimpatnam, Kondapalli Municipality, NTR District A.P. . I have changed my name as **GOLLAPUDI NAGA VENKATA RAJYALAKSHMI** (New Name) W/o. **GOLLAPUDI PANDU RANGADEV.** Hereafter my name is known as **GOLLAPUDI NAGA VENKATA RAJYALAKSHMI** (New Name) W/o. **GOLLAPUDI PANDU RANGADEV.**

మహారాజశ్రీ నాల్గవ అదనపు సివిల్‌జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు, విజయవాడ
ఐ.ఎ. నెం. 1109/2024 ఇన్ ఓ.యస్. నెం. 717/2021

బిట్వీన్ :
కేసాని హనుమంతు .... పిటీషనర్
మరియు
శ్రీమతి శామ్యూల్ రోజ్‌మేరి (డైడ్) మరియు 4 గురు .... రెస్పాండెంట్స్

5వ రెస్పాండెంట్ :
ఎస్.రాజ్‌కుమార్, తండ్రి : డా॥ ఎస్.ఎస్.రావు,
నివాసం : 28-23-57, మౌలానాస్ట్రీట్, అరండల్‌పేట, విజయవాడ.

పై నెంబరు దావాలో పిటీషనర్ దాఖలు చేసిన **ఐ.ఎ. నెం. 1109/2024** పిటీషన్‌లో శ్రీ కోర్టువారి ఆదేశాలు ప్రకారం మీరు కోర్టుకు హాజరు అవుటకు గాను మీకు ఈ ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయడం అయినది. కావున మీరు ది. 22-10-2025న వ్యక్తిగతంగా గానీ, లేదా మీ వకీలు గారి ద్వారా శ్రీ కోర్టువారి ముందు హాజరు కావలసి వున్నది.

(బై ఆర్డర్)
వాయిదాతేది : 22-10-2025

కొల్లిపర కుమార్,
పిటీషనర్ అడ్వకేట్,
విజయవాడ.

IN THE COURT OF THE HON□BLE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION), AT GUDIVADA
I.A. No. 373/2024 in O.S. No. 85/2024

Between :
Thatiparthi Srinivasa Rao ... Petitioner/ Plaintiff
AND
Thatiparthi Ramesh and another .... Respondents/ Defendants

To,
Thatiparthi Ramesh, S/o Srinivasa Rao, 31 yrs, R/o D.No. 3-217, Near Ramalayam, Sri Kalahasti Colony, Mallaiah Palem (V), Gudivada (Md), Krishna District.
(1వ ప్రతివాది / 1వ రెస్పాండెంట్)

పై నెంబరు ఐ.ఎ.లోను మరియు దావాలోను 1వ రెస్పాండెంట్ మరియు 1వ ప్రతివాదికి ఐఎ నోటీసు అమలు నిమిత్తం ది. 30-10-2025న వాయిదా వేసినారు. కావున సదరు 1వ రెస్పాండెంట్ / 1వ ప్రతివాది వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, అడ్వకేటుగారి ద్వారా గానీ పై కోర్టువారి ఎదుట హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకొన వచ్చును. లేనిచో ఐ.ఎ. మరియు దావా మీ పరోక్షములో తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదాతేది : 30-10-2025

మండవ రాజేష్,
గుడివాడ, **పిటీషనర్/వాది తరఫు న్యాయవాది.**
ది.29-9-2025 **సెల్ : 98490 65276**

ప్రకటన
మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I. P. No. 7 / 2025

Between:
గంపల కోటమల్లేశ్వరరావు .... పిటీషనర్
మరియు
కాగితపల్లి జగదీశ్వరరావు వగైరా ... రెస్పాండెంట్స్

To : రెస్పాండెంట్స్: 2,4,5,6:
R2) సత్తినీడి సిరి వన శివ గంగరాజు, S/o. ప్రసాదరావు, R/o.D.No.4/815-1, రాజుపేట, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.
R4) భోగాది అభిలాష్, S/o. Not Known, R/o. పాలకుర్తి కల్యాణమండపం ప్రక్కన, చెమ్మనగిరిపేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
R5) మొహమ్మద్ అబ్బాస్ హుస్సేన్, S/o. జానీబాషా, R/o. చింతచెట్టుసెంటర్, రాజుపేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.
R6) అర్జా వెంకటేశ్వర రావు, S/o. రామమోహన రావు, R/o.శివగంగ గుడి వెనుక, ఖాలేఖాన్ పేట, మచిలీపట్నం, కృష్ణాజిల్లా.

పై నెంబరు I.P. లో2వ, 4వ, 5వ, 6వ రెస్పాండెంట్లు అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది. 13.10.2025 నకు వాయిదా అయి యున్నది కావునా సదరు వాయిదా రోజున ఉదయం గం. 10.30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గానీ లేదా న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల అక్షేపణలు తెలుపు కొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించబడునని ఇందు మూలంగా తెలియ జేయట మైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వులప్రకారం)
వాయిదా తేది :13.10.2025

మోటేపల్లి వెంకటేశ్వరరావు
మచిలీపట్నం **పిటీషనర్ తరపున న్యాయవాది**
ది.27.09.2025 **మచిలీపట్నం.**

కృష్ణా వరదలో లంక గ్రామాలు

- అవనిగడ్డ మండలం పాతఎడ్ల లంక, పులిగడ్డ, పల్లెపాలెం, రేగులంక గ్రామాల్లోకి నీరు
- పునరావాస కేంద్రాలు ఏర్పాటు
- పలుచోట్ల నీట మునిగిన పంట పొలాలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : ప్రకాశం బ్యారేజీ నుండి ఆరు లక్షల 80 వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేయడంతో దివిసీమ ప్రాంతంలోని కృష్ణానది పరివాహక ప్రాంతంలో ఉన్న గ్రామాలు భయాందోళనకు గురవుతున్నాయి. ముఖ్యంగా అవనిగడ్డ మండల పరిధిలోని పాతఎడ్లలంక గ్రామం పూర్తిగా వరద నీటిలో ఉండగా ఆ గ్రామంలో తాజాగా మరో గృహం కృష్ణానదిలో ఒరిగిపోయింది. మరోవైపు మండల పరిధిలోని పులిగడ్డ పల్లెపాలెం, రేగులలంకలోకి వరద నీరు చొచ్చుకు రావడంతో గ్రామస్తులను ఇల్లు ఖాళీ చేసి పునరవాస కేంద్రాలకు తరలి రావాలని అధికారులు కోరారు. మండల పరిధిలోని దక్షిణ చిరు ఓలులంక గ్రామంలో వరద నీటిలో లంక భూముల్లోని ఉద్యానవన పంటలన్నీ మునిగిపోయాయి. అదేవిధంగా లంక భూములు అన్ని వరద ముంపుకు గురి అవుతుండటంతో పసుపు, కంద, అరటి, కూరగాయల పంటలు వేసుకున్న రైతులకు తీవ్ర నష్టం వాటిల్లనుంది. ఇప్పటికే పులిగడ్డ ఆక్విడేట్ వద్ద 18 అడుగుల మేర వరద ఉధృతి ప్రవహిస్తోంది. ఆక్విడేట్ పైభాగానికి సమాంతరంగా వరద నీరు ప్రవహిస్తుంది. గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, ఉద్యానవన శాఖ అధికారి ఎన్ రమేష్, పంచాయతీ ఈవో అనిత పల్లెపాలెం వెళ్లి గ్రామస్తులను మండల పరిషత్ పాఠశాల పునరావాస కేంద్రం వద్దకు తరలించి భోజనం ఏర్పాట్లు చేశారు.కాగా నియోజకవర్గ యువ నాయకులు మండలి, ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు పాత ఎడ్ల లంక గ్రామంలోకి వెళ్లి గ్రామంలోని ప్రజలను పునరావాస కేంద్రానికి తరలి రావలసిందిగా కోరారు.

కృష్ణా కరకట్టును తాకిన వరద

ప్రజాశక్తి- తోట్లవల్లూరు : ఎగువ నుంచి వస్తున్న భారీ వరద నీరు కృష్ణానది పాయలో ప్రవహిస్తూ తోట్ల వల్లూరు మండల పరిధిలో ఉన్న కృష్ణా కరకట్టను తాకి ఉధృతంగా ప్రవహిస్తోంది. దీనివలన పంటపొలాలు పూర్తిగా నీట మునిగిపోయాయి. కంద, చెరకు, పసుపు, అరటి వంటి ఉద్యానవన పంటలు పూర్తిగా నీటి మునిగిపోయాయి. లంక గ్రామాల ప్రజలను అధికారులు పునరావాస కేంద్రాలకు పడవలపై తరలిస్తున్నారు.

మోపిదేవి మండలంలో నీట మునిగిన పొలాలు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండల పరిధిలోని కృష్ణా నది పరివాహ ప్రాంతాలైన కే కొత్తపాలెం , బొబ్బర్లంక, మోపిదేవి వార్పు వద్ద కృష్ణ నదికి వరద నీరు భారీగా రావడంతో వాణిజ్య పంటలైన కంద, పసుపు, అరటి, జామ తోటలు నీటమునిగాయి. కెకొత్తపాలెం గ్రామంలో హరిజనవాడలోకి వరద నీరు చేరడంతో పిల్లలు మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ మోపిదేవి మండలం కే.కొత్తపాలెం, బొబ్బర్లంక గ్రామాల్లో వరద పరిస్థితిని పరిశీలించారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** కృష్ణా నదిలో నీటి ప్రవాహం ఉధృతంగా సాగుతూ డటంతో నదీ తీరాన వాణిజ్య పంటలు సాగు చేసే రైతులు ఆందోళన చెందుతున్నారు. చల్లపల్లి మండలం రాముడు పాలెం పుష్కర్ ఘాట్లు మెట్లు పూర్తిగా నీట మునిగి రోడ్డుపై నీరు ప్రవహిస్తుంది. నడకుదురు రేవులోకి వెళ్లే తారు రోడ్డు కష్ణానది పంట చేలు సమాంతరంగా మారి పొలాల మీదగా వరద నీరు వస్తోంది. పసుపు,అరటి,మినుము తదితర పంటలు నీటి ముంపుకు గురవుతున్నాయి. పంట పొలాలలో ఉన్న మోటర్లు దెబ్బ తినకుండా కూలీల సహాయంతో మోటరు కరకట్ట మీద చేరుస్తున్నారు. లచ్చుగానిలంకలో వరద పైకి ఎక్కే అవకాశం ఉంది. వెలువోలు లంకలో పట్టు గుడ్ల పెంపకం షెడ్లు పూర్తిగా నీట మునిగాయి. చల్లపల్లి మండలం పరిధిలోని ఆముదారులంక గ్రామం పల్ల ప్రాంతాల్లోకి వరద నీరు వచ్చి చేరుతోంది. పోలీసు రెవెన్యూ యంత్రాంగం గ్రామంలో పరిస్థితిని సమీక్షిస్తోంది.

అవనిగడ్డ మండలంలో నీట మునిగిన పొలాలు

మోపిదేవి మండలంలో రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరు

తోట్లవల్లూరు మండలంలో నీట మునిగిన పొలాలు

నిమ్మరసం ఇస్తున్న డిటి చిట్టిబాబు

దీక్ష విరమించిన ఎలుకపాడు భూ బాధితులు

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని ఎలుకపాడు గ్రామానికి చెందిన పేదలకు తమ భూమిని ఆన్లైన్ చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గత 20 రోజులుగా చేస్తున్న దీక్షను సోమవారం విరమించారు. డిటి చిట్టిబాబు దీక్షా శిబిరం వద్దకు వచ్చి సమస్యను ఉన్నతాధికారుల దష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడంతో వారు దీక్ష విరమించారు. బాధితులకు డిటీ చిట్టిబాబు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి పవన్ కుమార్ మాట్లాడుతూ డిటి చిట్టిబాబు హామీ మేరకు దీక్షను తాత్కాలికంగా విరమిస్తున్నామని, సమస్య పరిష్కారం కాకపోతే ఇతర ప్రజాసంఘాలతో చర్చించి వారి మద్దతు తీసుకొని పోరాటాన్ని ఉదతం చేస్తామని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరావు, బాధితులు పి ఆశీర్వాదం, ఎం మరియమ్మ, వై మేరీ గ్రేస్, సుబ్బమ్మ, ఇమ్మానుయేలు, దావీదు సుగుణ రావు, సామేలు పాల్గొన్నారు.

లైట్ హోమ్ వైద్యశాల ప్రారంభం

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : గన్నవరం మండలం గొల్లనపల్లి గ్రామంలో లైట్ హౌమ్ వైద్యశాలను ఎంఎల్ఎ యార్లగడ్డ వెంకట్రావు సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ ఖర్చుతో పేదలకు వైద్యం అందించాలని వైద్యశాలను ప్రారంభించడం అభినందనీయమని,ఈ సందర్భంగా లైట్ హౌమ్ వ్యవస్థాపకులు చౌటపల్లి ఎలిషాను అభినందించారు. లైట్ హౌమ్ వ్యవస్థాపకులు ఎలీషా మాట్లాడుతూ ఇప్పటికే పాఠశాల, వద్ధాశ్రమం కొనసాగుతున్నాయని, వైద్యం కూడా అదే రీతిలో అందించాలని ఈ వైద్యశాలను ప్రారంభిస్తున్నామన్నారు. ఇక్కడ వైద్యం కోసం వచ్చేవారికి ఓపి ఫీజు 10 రూపా యలు ఉంటుందని, మందులు కొనుగోలుపై 50 శాతం రాయితీ ఉంటుందన్నారు. ఎఎంసి మాజీ చైర్మన్ కోటగిరి వరప్రసాద్, బిబి గూడెం, చిక్కవరం గ్రామ సర్పంచ్‌లు బోయపాటి మురళీకష్ణ, అన్నే లక్ష్మణరావు, టిడిపి నాయకులు బోయపాటి బసవపూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

'మీకోసం' అర్జీలు త్వరగా పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి- కలక్టరేట్ (కృష్ణా) : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలోని అర్జీలపై ప్రత్యేక దష్టి పెట్టి ప్రజా సమస్య లను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశపు హాలులో జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, కే ఆర్ ఆర్ సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు ఆర్డిఓ కే స్వాతితో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం కార్యక్రమం నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయా శాఖల అధికారులకు చేరిన అర్జీలను పెండింగ్లో ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ మాట్లాడుతూ పోలీస్ శాఖకు సంబంధించి పరిష్కరించాల్సిన అర్జీలు అత్యధికంగా ఉన్నాయని, వాటిపై దష్టి పెట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని కవుతరం గ్రామ పంచాయితీలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ కార్యక్రమం సోమవారం చేపట్టారు. ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సాగునీటి డీసీ చైర్మన్ మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, పంచాయితీ కార్యదర్శి శ్రీ బి.వెంకట రమణ, సీహెచ్ఓ కె.శిరీష, ఏఎన్ఎమ్ డి.ధనలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి సంబంధించి అంగలూరులో గ్రామ సర్పంచి మేడేపల్లి రవికుమార్ చేతుల మీదుగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఎలీషారావు, ఉప సర్పంచి త్రిపురనేని సురేష్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ అనర్థాలపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : ప్రజలు ప్లాస్టిక్ కవర్లకు బదులుగా జనపనార సంచులు వాడాలని మచిలీపట్నం నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ ఎం గోపాల్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం మచిలీపట్నం రైతుబజార్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్లాస్టిక్ వాడడానికి దూరంగా ఉండాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛత హి సేవ 2025 లో భాగంగా మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో కమిషనర్ చొడే వీర వెంకట సత్య బాపిరాజు ఆధ్వర్యంలో 45వ డివిజన్ పరిధిలోని రైతు బజార్ వద్ద ప్లాస్టిక్ వాడకం పై రైడింగ్, ప్లాస్టిక్ వస్తువులు వినియోగం వల్ల వచ్చే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, మాజీ గ్రంథాలయ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, 45 డివిజన్ ఇంచార్జ్ పి వీ ఫణి కుమార్, రైతు బజార్ ఎస్టేట్ అధికారి లంకె బలి చక్రవర్తి, మున్సిపల్ సిబ్బంది, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ ఆకుల మహేష్ పాల్గొన్నారు.

నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-ఉంగుటూరు (హనుమాన్ జంక్షన్) : హనుమాన్‌జంక్షన్లో ఆంజనేయస్వామి దేవాలయంలో సోమవారం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఆలయ నూతన పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన ఆలయ కమిటీ చైర్మన్, సభ్యులకు మంత్రి అభినందలు తెలిపారు. ముందుగా ఆలయ నూతన ధర్మకర్తలు చైర్మన్, మండలి సభ్యులు, ఆలయ అర్చకులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. తీర్థప్రసాదాలను అందజేసి, ఆంజనేయస్వామి ఫోటో జ్ఞాపికను అందించి, ఆలయ ప్రధాన అర్చకులు మంత్రికి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ నూతన చైర్మన్, సభ్యులు, కూటమి నాయకులు, పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** ఆలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలగ కుండా పాలకవర్గసభ్యులు అన్ని చర్యలు తీసుకోవాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలం మంటాడలోని అలివేలు మంగపద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నూతన పాలకమండలి సభ్యులచే ఎంఎల్ఎ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలను జరపాలన్నారు. జనసేన పార్టీ నాయకులు తాడిచెట్టు నరేష్, సనకా కిరణ్, చొరగుడి సొసైటీ ప్రెసిడెంట్ తోట వెంకటేశ్వరరావు, ఈవో సాయిదుర్గా నాగేశ్వరావు, టిడిపి నాయకులు రమణ, కుమ్మర రామారావు, సభ్యులు గుడి వ్యవస్థాపకులు రామ్మోహన్రావు పాల్గొన్నారు.



హనుమాన్‌జంక్షన్‌లో...

పమిడిముక్కల మండలంలో..

వైసిపి డిజిటల్ యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి-పమిడిముక్కల : వైసిపి కార్యకర్తలు ఎవరైనా కూటమి నాయకుల వల్ల ఇబ్బందులుపడితే వైసిపి డిజిటల్ యాప్ ఉపయోగించుకోవాలని ఆపార్టీ మండల అధ్యక్షులు ఎలమంచిలి గణేష్ అన్నారు. సోమవారం పమిడిముక్కల మండలంలోని మంటాడలో వైసిపి కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఆయన డిజిటల్ యాప్‌పై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, పాతూరి చంద్రపాల్, సొంటి వెంకటేశ్వరరావు, గురివిందపల్లి వంశీ, ముళ్లపొగు నాగార్జున, బొల్లా సాంబశివరావు, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

జీవనశైలి మార్పుతో గుండె పదిలం

ఎన్‌టిఆర్ వర్సిటీ విసి డాక్టర్ చంద్రశేఖర్



ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్సిటీ: జీవనశైలి మార్పుతో గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ప్రముఖ కార్డియాలజిస్ట్, డాక్టర్ పి. చంద్రశేఖర్ అన్నారు. సోమవారం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా కార్డియోలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా ఏపి చాప్టర్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ప్రత్యేక సమావేశం సూర్యారావుపేటలోని సొసైటీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 'డోంట్ మిస్ ఎ బీట్' అనే థీమ్‌తో గుండె సంరక్షణకు చేపట్టాల్సిన అన్నీ చర్యల గురించి తాము అవగాహన కల్పించనున్నామని చెప్పారు. గుండె వ్యాధులలో ప్రధానంగా ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ (కరోనరీ ఆర్టరీ డిసీజ్), స్ట్రోక్, హైపర్‌టెన్సివ్ హార్ట్ డిసీజ్, హార్ట్ ఫెయిల్యూర్‌కు సంబంధించిన విషయాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హై బ్లడ్ ప్రెషర్, డయాబెటిస్, అధిక బరువు గుండె జబ్బులకు ప్రధాన కారణమన్నారు. మారుతున్న జీవన శైలి అంటే వ్యాయామం లోపించడం, సరైన ఆహారం తీసుకోకపోవడం, నిద్ర తక్కువగా ఉండటం, ఒత్తిడి పెరగడం, పొగ తాగడం, మద్యం సేవించడం వంటి కారణాల వల్ల నేడు అనేక మంది చిన్న వయసు వారిలోనూ గుండె జబ్బుల తీవ్రత పెరుగుతోందని, వీటిని గుర్తించి, సరైన చర్యలు పాటిస్తే గుండె సంబంధించిన సమస్యలు తగ్గుతాయన్నారు. 40 సంవత్సరాల వయసు దాటిన ప్రతిఒక్కరూ కనీసం ఆరు నెలలకు ఒకసారి పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఐ ఏపీ చాప్టర్ ప్రెసిడెంట్ డాక్టర్ పి. రమణరావు, ట్రెజరర్ డాక్టర్ ఎ.పూర్ణానంద్, సంస్థ సెక్రెటరీ డాక్టర్ కె.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధితో ఒకరు మృతి

ప్రజాశక్తి-ఎ.కొండూరు: ఎ.కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన శీలం కుటుంబరావు గత కొద్ది రోజులుగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ దయాలసిస్ చేయించుకుంటూ సోమవారం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో మృచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబరావుకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కుటుంబరావు మతదేహాన్ని సిపిఎం మండల కార్యదర్శి పి.ఆనందరావు, నాయకులు ఆళ్ల అమ్మిరెడ్డి, పి.వెంకటేశ్వరరావు సందర్శించి నివాళులర్పించారు. కిడ్నీ ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని, కిడ్నీ బాధితులు ప్రతిఒక్కరికి పౌష్టికాహారం అందజేయాలని, కృష్ణా జలాల సరఫరా పనులను వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

వాకర్ల ర్యాలీ

ప్రజాశక్తి-తిరువూరు: ప్రపంచ గుండె దినోత్సవాన్ని తిరువూరు వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బోసుబొమ్మ సెంటర్ నుండి జెబావి సెంటర్, చీరాల సెంటర్ మెయిన్ రోడ్డు వాటర్ ట్యాంక్ మీదగా శ్రీనిధి స్కూల్ వరకు నడుచుకుంటూ ఆరోగ్య సూత్రాలతో నినాదాలు చేసుకుంటూ 3కె వాక్ నిర్వహించారు. ముందుగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పసుమర్తి వెంకటేశ్వరరావు(బ్యాంక్) పచ్చ జెండా ఊపి వాక్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ మిర్యాల పూర్ణానంద్, వాకర్స్ క్లబ్ అధ్యక్షులు టి.రామకోటేశ్వరరావు, శ్రీనిధి స్కూల్ కరస్పాండెంట్ ఎం.కిషోర్, ప్రిన్సిపాల్ ఆర్.వెంకటనారాయణ, శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రంగా నాగేంద్రబాబు, ఎన్ఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మండల కన్వీనర్‌గా ప్రకాష్

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల భారతీయ జనతా పార్టీ కన్వీనర్‌గా బొల్లిపోగు ప్రకాష్‌ను నియమించారు. ఈ మేరకు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూర శ్రీరాం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు తెలిపారు.

పలుచోట్ల అన్నదానం

ప్రజాశక్తి-కంచికచర్ల: దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆరో రోజు మూలా నక్షత్రం సందర్భంగా పలు చోట్ల ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహాలను సరస్వతి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక వసంత కాలనీ, ఇందిరా కాలనీ, హనుమాన్‌పేట, మహాలక్ష్మి దేవాలయం, కన్యకాపరమేశ్వరి ఆలయంలో విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. స్థానిక వసంత కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని పట్టణ వైసిపి అధ్యక్షుడు, ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సభ్యులు గ్రంధి ఆదిత్య, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

హుషారుగా కొండపల్లి ఉత్సవ్

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కొండపల్లి మునిసిపాలిటీ ఆధ్వర్యంలో విజయ నర్తనం కొండపల్లి ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఎనిమిదో రోజు సాంస్కృతిక కార్యక్రమాలు జోరుగా హుషారుగా సాగాయి. నాట్యాచార్య సప్పా శివ కుమార్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలు, జానపద నృత్యాలు, ఆంధ్ర నాట్యం శ్రీ నటరాజ రామకృష్ణ కళా క్షేత్రం ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శనలు, శ్రీనివాస్ ఆధ్వర్యంలో మ్యాజిక్ షో కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి.

పోలీస్‌స్టేషన్ ఎదుట జోగి రమేష్ నిరసన

ప్రజాశక్తి-జి.కొండూరు (మైలవరం): ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన వైసిపి నేత కోమటి కోటేశ్వరరావు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణపై సోషల్ మీడియాలో వివాదాస్పద పోస్టులు పెట్టినందుకు మైలవరం పోలీసులు కోటేశ్వరరావును అదుపులోకి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో తమ నాయకుడిను అక్రమంగా అరెస్టు చేశారంటూ మైలవరం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి, మాజీ మంత్రి జోగి రమేష్ మైలవరం సిఐ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఇచ్చిన భావ ప్రకటన హక్కులు రాష్ట్రంలో ఎక్కడ పనిచేయడం లేదన్నారు. సోషల్ మీడియాలో భావ ప్రకటన హక్కును ఉపయోగిస్తే అధికార పార్టీ నేతలకు తొత్తులుగా వ్యవహరిస్తూ ప్రతిపక్షంపై పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు.

ఉచిత వైద్య శిబిరం

విజయవాడ: ఆస్టర్ రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నవజీవన్ బాల భవన్ నీతోడు మానసిక వికాస కేంద్రంలో ఇంటర్నేషనల్ కార్డియాక్ డే సందర్భంగా ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వైద్యులు జ్యోతి ప్రకాష్, కె.అనూష, డాక్టర్ స్నేహ వైద్య సేవలందించారు. ఉచిత ఎకో టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ పుట్టి తంబీ జోసెఫ్, నర్సులు వి.సునీత, కె.సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

బయో రిసోర్స్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-చందర్లపాడు: చందర్లపాడు మండలం చింతలపాడు గ్రామంలో సూర్యదేవర శ్రీకృష్ణ, సూర్యదేవర చిన్ని సంయుక్త ఆధ్వర్యంలో బయో రిసోర్స్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో ప్రతిఒక్కరు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలన్నారు. అందరిని ప్రోత్సహించే ఉద్దేశంతో చింతలపాడు గ్రామంలో బయో రిసోర్స్ సెంటర్ ప్రారంభించామని, రసాయన ఎరువులు వాడవద్దని, తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ నాయక్, నూకేశ్వరి, అమ్మవారి ఆలయ కమిటీ ఛైర్మన్ కందుకూరి సత్యనారాయణ, ముక్కపాటి నరసింహారావు, కూనపనేని ప్రసాద్, అడ్వకేట్ కురగంటి రాంబాబు పాల్గొన్నారు.

స్కోడా ఆక్టేవియా ప్రీ బుకింగ్స్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: స్కోడా ఆటో ఇండియా సరికొత్తగా ఆక్టేవియా కారును మార్కెట్లోకి తీసుకురానున్నట్లు సంస్థ నిర్వాహకులు ఎం.సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆక్టేవియా ఆర్ఎస్ 25 కారు ప్రీ-బుకింగ్లు అక్టోబర్ 6 నుండి ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఈ గ్లోబల్ ఐకాన్ భారతదేశంలో పూర్తి నిర్మిత యూనిట్ (ఎఫ్‌బియూ)గా పరిమిత లభ్యతతో అందుబాటులోకి రానుందన్నారు.

కొత్త రంగుల్లో సామ్‌సంగ్ గెలాక్సీ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: పండుగ సీజన్‌లో ట్రెండీ స్మార్ట్‌ఫోన్లను కొనుగోలు చేయాలనుకునే వినియోగదారుల కోసం సామ్‌సంగ్ గెలాక్సీ ఎ56 5జీ, గెలాక్సీ ఎ36 5జీ తీసుకొచ్చినట్లు సంస్థ మార్కెటింగ్ హెడ్ ఎస్.ప్రసన్న కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. యువతను ఆకట్టుకునే రంగులను జోడించినట్లు తెలిపారు. గెలాక్సీ ఏ56 5జీ ఇప్పుడు ఆసమ్ పింక్ రంగులో, గెలాక్సీ ఏ36 5జీ ఆసమ్ లైమ్ రంగులో అందుబాటులో ఉన్నాయన్నారు. అంతేకాకుండా అత్యంత ఇష్టపడే ఏఐ ఆవిష్కరణలను అందిస్తున్నట్లు తెలిపారు.

రైల్వే యూనియన్ నాయకునిగా వేల్పుల

ప్రజాశక్తి-వత్సవాయి: పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన వేల్పుల అజయ్‌కుమార్ రైల్వే యూనియన్ కేంద్ర నాయకునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైజాగ్‌లో జరిగిన యూనియన్ ఎన్నికలలో పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు వేల్పుల జానికోటయ్య కుమారుడు అజయ్‌కుమార్‌ను యూనియన్ కేంద్ర నాయకునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

402 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-వత్సవాయి: పెనుగంచిప్రోలు మండలంలోని కొనకంచి గ్రామంలో జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్ తొండపు దశరథ జనార్ధన్ నాయకత్వంలో సోమవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 402 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారందరికీ ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్ట నరసింహారావు, నెట్టెం దుర్గభవాని, సామినేని రంగారావు, కసుకుర్తి దశరథ రామారావు, షేక్ కాలం సాహెబ్, కాకుమాను వెంకట నరేష్, ఎర్రం భాస్కరరావు, మాదల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దద్దరిల్లిన తిరువూరు కౌన్సిల్ సమావేశం

ఇద్దరు వైసిపి కౌన్సిలర్ల సభ్యత్వం రద్దు

టిడిపి, వైసిపి సభ్యుల మధ్య వాగ్వివాదం

ప్రజాశక్తి-తిరువూరు: వైసీపీకి చెందిన ఇద్దరు మహిళా కౌన్సిలర్ల పదవి రద్దుపై అధికార, ప్రతిపక్ష సభ్యుల వాగ్వివాదంతో తిరువూరు నగర పంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం దద్దరిల్లింది. సోమవారం ఛైర్‌పర్సన్ కొలికి పోగు నిర్మల అధ్యక్షతన సమావేశం జరిగింది. 12, 13 అంశాల్లో ఉన్న వైసీపీకి చెందిన 6వ వార్డు కౌన్సిలర్ రామవరపు మంజుల, 5వ వార్డు కౌన్సిలర్ అనుమోలు రమాదేవి ఏప్రిల్ నుండి జరిగిన మూడు కౌన్సిల్ సాధారణ సమావేశాలకు హాజరు కానందున వారి సభ్యత్వం రద్దుపై చర్చించారు. ఆరోగ్య పరిస్థితి బాగా లేనందున కౌన్సిల్ సమావేశానికి హాజరు కాలేకపోయానని, మానవతా దృక్పథంతో పరిశీలించి కౌన్సిల్ సభ్యత్వాన్ని పునరుద్ధించాలని మంజుల కోరారని, మరో కౌన్సిలర్ అనుమోలు రమాదేవి తాను అమెరికాలో ఉన్నందున సమావేశాలకు హాజరు కాలేదని, తన సభ్యత్వాన్ని కూడా పునరుద్ధరించాలని కోరిన విషయాన్ని అధికారులు ఎజెండాలోకి తీసుకొచ్చారు. దీనిపై వైసీపీకి చెందిన 9వ వార్డు కౌన్సిలర్ మూడు దుర్గారావు ప్రజా సమస్యల పరిష్కారం కోసం గెలిచిన కౌన్సిలర్లు సమావేశాలకు రానప్పుడు వారి సభ్యత్వాన్ని రద్దు చేయాల్సిందేనని వాదించారు. దీనిపై ఓటింగ్ జరపాలని వైసిపి కౌన్సిలర్లు పర్సా శ్రీనివాసరావు, తంగిరాల వెంకటరెడ్డి అనడంతో టిడిపికి చెందిన కౌన్సిలర్ హుస్సేన్, సురేంద్ర కూడా ఓటింగ్ పెట్టమని ఛైర్‌పర్సన్ కోరారు. పది మంది టిడిపి సభ్యులు సభ్యత్వం పునరుద్ధరణకు వ్యతిరేకంగా ఓటు వేయగా తొమ్మిది మంది వైసీపీ సభ్యులు అనుకూలంగా ఓటు వేశారు. సభ్యత్వంను పునరుద్ధరించమని కోరిన వైసీపీ సభ్యురాలు మంజుల కూడా ఓటు వేయటంతో టిడిపి సభ్యులు ఆమెకు ఓటు వేసే హక్కు ఉండదని చెప్పడంతో ఇరువర్గాల మధ్య వాదోపవాదనలు చోటుచేసుకుని ఛైర్‌పర్సన్ పోడియం వద్దకు దూసుకెళ్లారు. రూల్స్ ప్రకారం మంజులకు ఓటు హక్కు ఉందని వైసిపి కౌన్సిలర్లు వాదించటంతో కౌన్సిలర్ల మధ్య రగడ తీవ్రస్థాయికి వెళ్లింది. చివరకు ఓటింగ్ జరిగినందున ఇద్దరు కౌన్సిలర్ల సభ్యత్వం రద్దు అయినట్లేనని మేనేజర్ చెప్పారు.

ఇంద్రకీలాద్రికి

పోటెత్తిన సందర్శకులు

ప్రజాశక్తి -విజయవాడ సిటీ,విజయవాడఅర్బన్ : ఇంద్ర కీలాద్రి యాత్రికులతో కిక్కిరిసింది. దసరా ఉత్సవాల 8వ రోజున కనకదుర్గా దేవి.. సరస్వతీ దేవీ మాత అలంకరణలో దర్శనం ఇచ్చారు. ఆదివారం అర్ధరాత్రి నుంచే యాత్రికులు ఇంద్రకీలాద్రికి పోటెత్తారు. రాత్రి 8 గంటల సమయానికి 1.45 లక్షల మంది అమ్మవారిని దర్శించుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

దుర్గామాతను దర్శించుకోవడం సంతోషకరంగా ఉంది కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

ఇంద్రకీలాద్రి పర్వతంపై కొలువైవున్న దుర్గామాతను దర్శించుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం శుభ ఘడియల్లో ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ వేద పండితులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం వేద ఆశీర్వచనం అందజేశారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం, శేష వస్త్రాన్ని స్వీకరించారు. దర్శనం అనంతరం మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో యంత్రాంగం చాలా చక్కని ఏర్పాట్లు చేసిందని ప్రశంసించారు.

నక్కా ఆనందబాబు

మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి

విజయదశమి రోజున అన్ని క్యూ లైన్లలోనూ ఉచిత దర్శనాలే : దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

సామాన్య యాత్రికులకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు విఐపిల దర్శన సమయాన్ని కుదించినట్లు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సరస్వతి దేవిగా అమ్మవారిని దర్శించుకోవడానికి లక్షలాదిగా భక్తుల తరలివస్తున్నారని, అధికార యంత్రాంగం చేపట్టిన చర్యల వల్ల దర్శనం సజావుగా సాగుతోందని చెప్పారు. చిన్నారులు తప్పిపోకుండా ఎనిమిది రోజులలో 40 వేలమంది కి ట్యాగ్ లు చిన్నపిల్లలకు వేశామన్నారు. 2,80,000 మందికి అన్న ప్రసాద వితరణ చేసినట్లు తెలిపారు. లక్ష మందికి ఉచిత లడ్డు ప్రసాదం, 35 లక్షల మంచినీటి బాటిల్స్, 6,600 లీటర్ల పాలు, 3 లక్షల 60 వేల మజ్జిగ పాకెట్లు, 1,75, 000 బిస్కెట్ పాకెట్స్ పంపిణీ చేశామన్నారు.

దుర్గమ్మ సేవలో రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా..

మహా సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా దర్శించుకున్నారు. రాష్ట్ర డిజిపి కి దేవస్థాన అధికారులు పోలీసు కమిషనర్ తో పాటు సిబ్బంది సాదర స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం ఆశీర్వచనమండపంలో పండితులు వేద స్వస్తి అందజేశారు. ఆలయ సిబ్బంది అమ్మవారి శేష వస్త్రం తీర్థప్రసాదాలు బహూకరించారు

స్వయంగా పర్యవేక్షించిన జిల్లా అధికార యంత్రాంగం... 36 కంపార్ట్మెంట్లు ప్రత్యేకంగా ఏర్పాటు

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి ధర్శనంలో సామాన్య యాత్రికులకే పెద్దపీట వేయడమే లక్ష్యంగా చేసుకుని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మి శా అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేశారు. మూలా నక్షత్రం నేపథ్యంలో ఆధానంగా మరో 1400 మంది సిబ్బందితో 200 రోప్ పార్టీలను ఏర్పాటు చేసి భక్తులలో ఎక్కడా తొక్కిసలాట జరుగకుండా ప్రశాంత వాతావరణంలో అమ్మవారి ధర్శనం అయ్యేవిధంగా బందోబస్త్ ప్రణాళిక వేశారు. నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు అర్ధరాత్రి నుండి హోల్డింగ్ ఏరియాలను, క్యూ లైన్ లను, కార్పస్ బ్రిడ్జ్, గద్ద బొమ్మ సెంటర్ వరకు స్వయంగా పర్యవేక్షిస్తూ అక్కడ విధులు నిర్వహించే అదికారులకు సిబ్బందికి భక్తులతో సంయమనం గా వ్యవహరిస్తూ విధులు నిర్వహించాలని అధికారులకు, సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా భక్తులతో మాట్లాడుతూ... ఏమైనా అసౌకర్యం కలిగితే వెంటనే మీ దగ్గర లో ఉన్న క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి మీ అసౌకర్యం తెలియజేయాలని తెలిపారు.

కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

మంత్రి కొల్లు రవీంద్ర

మంత్రి పార్ధసారధి

'ఉత్సవ్'లో ఆకట్టుకున్న ప్రదర్శనలు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ, విజయవాడఅర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సొసైటీ ఫర్ వైబ్రేంట్ విజయవాడ సారధ్యంలో వరల్డ్స్ బిగ్గెస్ట్ ఫెస్టీవ్ కార్నివల్ "విజయవాడ ఉత్సవ్"లో ప్రదర్శిస్తున్న నృత్యాలు, ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయి.

విజయవాడ ఉత్సవ్..పది ఉత్సవాలతో సమానం.. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

విజయవాడ ఉత్సవ్ లో భాగంగా గొల్లపూడి ఎగ్జిబిషన్లో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఆసక్తిగా తిలకించారు. అనంతరం మాట్లాడుతూ, పది ఉత్సవాలు కలిపితే ఎంతటి బ్రహ్మాండంగా ఉంటుందో అంతకంటే ఎక్కువ గొప్పదనంతో విజయవాడ ఉత్సవ్ జరుగుతోందన్నారు. అలాగే తప్పెట గుళ్ల కళారూపం సందర్శకులను అలరించింది. ఎంపీ కేశినేని శివనాథ్, మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, విజయవాడ ఉత్సవ్ సభ్యుడు ముత్తవరపు మురళీకష్ణతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఘంటసాలలో పాటల కచేరి : నగరంలోని ఘంటసాల ప్రభుత్వ కళాశాల నందు 8వ రోజు సంస్కతిక కార్యక్రమాల్లో భాగంగా భీమవరంకు చెందిన ఘంటశాల అవార్డు గ్రహీత, గాన గౌతమి చిప్పాడ నాగేశ్వరరావుచే ఘంటశాల పాటల కచేరి శ్రోతలను అలరించింది. కొండపై నిండుగా కోలువై ఉన్న దుర్గమ్మ,, భలే మంచిరోజులే, నీలకంట కైలాస,మల్లియలరా మాలికలరా మౌనముగా ఉన్నారా, నా జన్మ భూమి, ఘనాఘన సుందర కీర్తనలతో సంగీత ప్రియులను అలరించారు. ప్రేక్షకులు ఘంటసాల పాటలకు బ్రహ్మరథం పట్టారు.అలాగే విజయవాడ కు చెందిన శ్రీ పంచమ వేద కూచిపూడి నత్యాలయం నాట్యాచారిణి కావ్య కంచర్ల బందంచే కూచిపూడి నత్యరవళి కన్నుల పండువుగా సాగింది.తొలుత మహా గణపతితో కూచిపూడి నత్య ప్రదర్శన ప్రారంభించగా సౌభాగ్య లక్ష్మీ రావమ్మా, లక్ష్మీ అష్టకం, పాహిమాం శ్రీ రాజ రాజేశ్వరిప్రదర్శన ఆకట్టుకుంది. కూచిపూడి నత్య కళాకారులు రుషిత, మేధ్య, నిత్య, చైత్ర, జోషిత, అనన్య, మానసలు అద్భుత ప్రదర్శన చేశారు.

మాట్లాడుతున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు

10 నుంచి ఆరోగ్యశ్రీ సేవలు బంద్

ఉమ్మడి కృష్ణాలో రూ.250 కోట్ల బకాయిలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ

ఆరోగ్య శ్రీ సేవల కింద ప్రయివేటు ఆసుపత్రులకు బిల్లులు చెల్లించకపోవడంతో అక్టోబరు 10వ తేదీ నుండి వైద్యసేవలను నిలిపివేసేందుకు సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్స్ నిర్ణయించాయి. ఇప్పటికే దీనిపై ప్రయివేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులు సమావేశం నిర్వహించాయి. ఆరోగ్యశ్రీ కింద పెండింగ్‌లోఉన్న బకాయిలను చెల్లించాలని లేని పక్షంలో వైద్య సేవలను నిలిపివేస్తామని పలు మార్లు ప్రభుత్వానికి తెలియచేశాయి. దీనిపై ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించకపోకా కొద్ది మొత్తంలో కూడా నిధులు విడుదల చేయలేదు. ఆంధ్రప్రదేశ్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ అసోసియేషన్ (ఆశ) సర్వసభ్య సమావేశం ఈ నెల 24వ తేదీన జరిగింది. తక్షణమే బకాయిలు చెల్లించకపోతే ఓపి సేవలతో పాటు ఇన్వెస్టిగేషన్ సేవలు అన్ని సేవలను నిలిపివేస్తామని ప్రకటించాయి.

ఉమ్మడి కృష్ణాలో రూ.250 కోట్లు బకాయిలు

ఉమ్మడి కృష్ణాజిల్లాలో సుమారు 26 ఆసుపత్రులకు సంబంధించి రూ.250 కోట్లకు పైగా బకాయిలు ఉన్నట్లు ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు. దీనిపై ఇప్పటికే ఆరోగ్యశ్రీ ట్రస్టుకు, ప్రభుత్వ ఉన్నతాధికారులకు తెలియచేసినా పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఆసుపత్రులలో వైద్య సేవలను అందించేందుకుగాను మందులు, ఇతర శస్త్రచికిత్సకు సంబంధించిన పరికరాలు, మొదలైన వాటిని ముందుగానే తాము తెచ్చుకుంటున్నామని, వైద్య సేవలు అందించిన తరువాత నెలలు తరబడి కూడా బిల్లులు రాకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం చెపుతున్నాయి.

ఆసుపత్రి నిర్వహణ భారం?

నగరంలోని ఆరోగ్యశ్రీ సేవలు అందిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు అన్ని 0, 100 పడకలతో అన్ని సదుపాయాలు ఉన్నాయి. ఆసుపత్రులు అత్యాధునిక వైద్య సేవలు, పెరుగుతున్న విద్యుత్ బిల్లులు, ఇతరత్రా బిల్లుల చెల్లింపులు కారణంగా ఆసుపత్రి నిర్వహణ భారమవుతున్నందని ఆసుపత్రి నిర్వాహకులు చెపుతున్నారు. దీనికి తోడు ఆరోగ్యశ్రీ నిధులు కూడా ఇవ్వకపోవడంతో రోజువారీ నిర్వహణ కష్టంగా ఉందని వెంటనే ప్రభుత్వం తమ ఇబ్బందులను గుర్తించి నిధులు చెల్లించాలని కోరుతున్నారు.

10 నుండి వైద్యసేవలు నిలిపివేస్తాం

ప్రభుత్వం తక్షణమే ఆరోగ్యశ్రీ పెండింగ్ నిధులు చెల్లించకపోతే అక్టోబరు 10వ తేదీ నుండి ఆరోగ్యశ్రీ పరిధి కిందకు వచ్చే వైద్యసేవలను నిలిపివేస్తామని ఆంధ్రద్రేశ్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ అసోసియేషన్ అసోసియేషన్ (ఆశ) అధ్యక్షులు విజయకుమార్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ నెట్‌వర్క్ ఆసుపత్రులకు సుమారు 3 వేలకు పైగా బకాయిలు ఉన్నాయని ఇప్పటికే పలు దఫాలుగా ప్రభుత్వానికి, ప్రభుత్వ అధికారులకు విన్నవించామని దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. తాము సమావశమై సేవలు నిలిపివేస్తామని చెప్పినప్పుడల్లా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తామని చెపుతుందని కాని విడుదల చేయడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈసారి ఓపి సేవలతో పాటు ఇన్‌పేషెంట్ సేవలు ఇతర సేవలను కూడా నిలిపివేస్తామని అన్నారు.

కార్పెట్లను తడపండి : ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ: ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల దర్శనానికి వెళ్లే యాత్రికులకు ఇబ్బంది కలగకుండా వాటర్ ట్యాంకర్లతో కార్పెట్లను తడపాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సోమవారం తన పర్యటనలో భాగంగా వినాయకుని గుడి, కెనాల్ రోడ్డు, సీతమ్మ వారి పాదాలు, మోడల్ గెస్ట్ హౌస్ ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాటర్ పాయింట్ల వద్ద త్రాగునీటి స్టాక్ ను ఎప్పటికప్పుడు తక్కువ లేకుండా చూసుకోవాలని, ప్రతి వాటర్ పాయింట్‌లో తగినంత స్టాక్ ఉండేటట్టు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. ఈ పర్యటనలో ఎస్టేట్ ఆఫీసర్ ఏ శ్రీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాజెక్ట్ 'క్షీరసాగర్' ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఆరోగ్య సంరక్షణ సంస్థ అబాట్ అధిక నాణ్యత గల పాల సరఫరా చాలా అవసరమని గుర్తించి ప్రాజెక్ట్ క్షీరసాగర్‌ను ప్రారంభించిందని సంస్థ నిర్వాహకులు కె.అనిల్ ఒక ప్రకటనలో తెలిపారు. అబాట్ అంతర్జాతీయ లాభాపేక్షలేని సంస్థ టెక్నోసర్వ్ భాగస్వామ్యంలో 'ప్రాజెక్ట్ క్షీర్‌సాగర్'ను ప్రారంభించిన్నారు. ఈ దీర్ఘకాలిక అభివృద్ధి కార్యక్రమం పాడి రైతులకు మద్దతు ఇవ్వడమే కాకుండా, వారి జీవనోపాధిని మెరుగుపరచడం, స్థిరమైన ముడి పాల సరఫరా గొలుసును ఏర్పరచడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. అబాట్ పోషక ఉత్పత్తులపై ఆధారపడే రైతులు, కుటుంబాల జీవితాల్లో ఈ కార్యక్రమం చూపిస్తున్న సానుకూల ప్రభావాన్ని పంచుకుంటుందని తెలిపారు. ప్రాజెక్ట్ క్షీర్‌సాగర్, బ్యాంకు ఖాతాలను తెరవడానికి, ఉపాధి అవకాశాలను కొనసాగించడానికి, వారి వ్యాపారాన్ని పెంచుకోవడానికి ఆర్థిక అక్షరాస్యత, పాడి పరిశ్రమ నిర్వహణ ఉత్తమ పద్ధతుల్లో శిక్షణ పొందడంలో రైతులకు సహాయం చేయడం ద్వారా వారిపై పెట్టుబడి పెడుతుందని తెలిపారు.

పలువురికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: ఐఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి మాడుగుల సురేష్ సేవా కార్యక్రమాలతో మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన కూచిపూడి చిట్టిబాబును సురేష్ సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయనకు రూ.5 వేలు, అలాగే మాడుగుల లక్ష్మికి ఫిజియోథెరపీ చికిత్స నిమిత్తం రూ.10 వేలు, జుజ్జువరపు ఏసురత్నంకు రూ.3 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కూచిపూడి సుధాకర్, వెంకట్రావు, అన్నేపాగ కిషోర్‌బాబు, కూచిపూడి ప్రభాకర్, కూచిపూడి బుజ్జిబాబు, కూచిపూడి ప్రభాకర్‌రావు, మాడుగుల అచ్చేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రసాద్‌కు అభినందనలు

ప్రజాశక్తి-తిరువూరు: వైసిపి తిరువూరు నియోజకవర్గ సాంస్కృతిక విభాగ అధ్యక్షులు రామవరపు ప్రసాద్ ఈ నెల 24 నుండి 28వ తేదీ

వరకు తెనాలిలో జరిగిన కస్తూరి తిలకం పద్య నాటకం ప్రదర్శించి తిరువూరు ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. అంతేకాకుండా సత్యహరిచంద్ర, శ్రీకష్ణ రాయబారం, రామాంజ నేయ యుద్ధం మరెన్నో పద్యనాటకాలు ప్రదర్శించటంలో గుర్తింపు కలిగిన నటులుగా పేరున్న కళాకారుడని వైసిపి మాజీ కౌన్సిలర్ చిట్టిపోతుల లక్ష్మణ్ తెలిపారు. తిరువూరుకు గుర్తింపు తెచ్చిన ప్రసాద్‌ను ప్రజలు అభినందించారు.

రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-వత్సవాయి: మండలంలోని పెద్ద మోదుగుపల్లి గ్రామం నుండి రామచంద్రపురం వరకు నాబార్డు నిధుల సహకారంతో సుమారు రూ.80 లక్షల వ్యయంతో 1.8 కిలోమీటర్లు నిర్మించనున్న తారు రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కార్మికులకు బియ్యం పంపిణీ

ప్రజాశక్తి-నందిగామ: దసరా-దీపావళి పండుగ సందర్భంగా నందిగామ పట్టణ మున్సిపల్ కార్మికులకు ఉచిత బియ్యం సోమవారం పంపిణీ చేశారు. పోలిశెట్టి వెంకట్రావు, శైలజ దంపతుల సహకారంతో నందిగామ మున్సిపల్ కమిషనర్ లోవరాజు, చైర్మన్ కృష్ణకుమారి, ప్రభుత్వ ఆసుపత్రి చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పారేపల్లి సాయిబాబు పాల్గొన్నారు.

ఎలీషాకు గుర్రం జాషువా అవార్డు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మహాకవి, నవయుగ కవి చక్రవర్తి, గుర్రం జాషువా జయంతి సందర్భంగా కౌతా పూర్ణానంద కళా వేదిక గాంధీనగర్ విజయవాడ నందు అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ మోగులూరి ఎలీషా వారిని సన్మానించారు. గ్రేస్ మినిస్ట్రీస్ సేవలను గుర్తించి, మినిస్ట్రీస్ ద్వారా పిల్లల చదువులకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్న సంస్థను అభినందిస్తూ, గుర్రం జాషువా అవార్డు పురస్కారంతో పాటు సర్టిఫికెట్ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యువి రత్నం, ప్రముఖ రచయిత్రి ధనాశి ఉషారాణి, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ డాక్టర్ మురళీకృష్ణ, యోహాను, జగన్మోహన్ రావు పాల్గొన్నారు.

రోడ్లు గుంతలమయం

ప్రజాశక్తి-వీరులపాడు: మండలంలో ఆర్‌అండ్‌బి రోడ్లు గుంతలమయంగా తయారయ్యాయి. మరమ్మతులకు నోచుకోక ఆ రోడ్లపై ప్రయాణం చేయలేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. వర్షాకాలం కావడంతో గుంతల్లో నీరు నిలబడి ఎంత లోతు ఉన్నాయో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

ఎల్లంకి కొనతాలపల్లి రోడ్డు మరమ్మతులకు నోచుకోకపోవడంతో పలువురు ప్రమాదాలకు గురై సంఘటనలు ఉన్నాయి. ఈ రోడ్డుపై ప్రయాణించిన వాహనాలు ధ్వంసం అవుతున్నాయి. తరుచూ ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. నందలూరు నుండి గోకరాజుపల్లి వరకు రోడ్డుపై పెద్ద గోతులు దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నది పరీవాహక ప్రాంతాల్లో అప్రమత్తం

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: కృష్ణానదికి వరదల నేపథ్యంలో నదీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఇబ్రహీంపట్నంలో వరద ప్రభావిత ప్రాంతాలను సోమవారం ఆయన పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎగువన ప్రాజెక్టుల నుంచి భారీగా వరద నీరు దిగువకు వస్తుండటంతో ప్రకాశం బ్యారేజీ నుంచి వరద నీటిని విడుదల చేస్తున్నారన్నారు. ఇబ్రహీంపట్నంలో పుష్కర నగర్, ఇసుక రేవు ప్రాంతాల్లో లోతట్టు ఏరియాలో వరదనీరు చేరిందన్నారు. నివాసితులకు స్థానిక మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.

దసరా ఉత్సవాల్లో లోపించిన సమన్వయం

• పోలీసుల అత్యుత్సాహం • యాత్రికుల అవస్థలు వర్ణనాతీతం

ప్రజాశక్తి-విజయవాడ: పోలీసుల అత్యుత్సాహం... ఆయా శాఖల అధికారుల మధ్య లోపించిన సమన్వయం కారణంగా సోమవారం మూలానక్షత్రం సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చిన యాత్రికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సోమవారం తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు యాత్రికుల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఎండకు కిలోమీటర్ల దూరాన నడవ లేక యాత్రికులు నీరశించిపోయారు. క్యూలైన్లలోనే గంటల తరబడి నిలుచోవాల్సి వచ్చింది. నిబంధనల పేరుతో పోలీసు అధికారుల అత్యుత్సాహం కారణంగా యాత్రికులు, చివరకు ఉన్నత స్థాయి అధికారులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పలేదు. దుర్గగుడి నాలుగు వైపులా వాహనాల రాకపోకలను మూలా నక్షత్రం సందర్భంగా నిలుపుదల చేశారు. దీంతో కిలోమీటర్ల పొడవునా నడవ లేక, క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండలేక యాత్రికులు కష్టాలు పడ్డారు. సిఎం చంద్రబాబు రాకను పురస్కరించుకొని దుర్గగుడికి యాత్రికులు వచ్చే నాలుగు వైపులా మార్గాలను పూర్తిగా మూసివేశారు. దుర్గగుడి పైకి వాహనాలను సైతం నిలుపుదల చేశారు. పోలీసు కంట్రోల్ రూమ్, కుమ్మరపాలెం సెంటర్ ఏరియాల వైపు నుంచి ఏ ఒక్క యాత్రికుడిని దుర్గగుడి వైపు వెళ్లడానికి అవకాశం ఇవ్వలేదు. కనీసంగా విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో విధులకు వెళ్లాల్సిన ఉద్యోగులను, అధికారులను సైతం వెళ్లనీయకుండా పోలీసు కంట్రోల్ రూమ్ వద్ద పోలీసు అధికారులు వ్యవహరించిన తీరు పట్ల తీవ్రమైన విమర్శలు వ్యక్తం అయ్యాయి. నగరపాలక సంస్థలోని చీఫ్ ఇంజినీర్ (సిఇ) ఉదయం 10.15 గంటల సమయములో తన విధులకు వెళ్లేందుకు ద్విచక్రవాహనంపై పోలీసు కంట్రోల్ రూమ్ వద్దకు చేరుకోగా ఆయనను ఆఫీసుకు వెళ్లనీయకుండా పోలీసు అధికారులు అడ్డుకున్నారు. రోడ్డు మొత్తం భారీ స్థాయి బారికేడ్లను అడ్డుపెట్టారు. పోలీసు కంట్రోల్ రూమ్ ఎదురు మార్గం (ఫ్లైఓవర్) ద్వారా ఆ మార్గంలో అడ్డుగా ఉన్న బారికేడ్లను తొలగించుకొని ఆఫీసుకు రావడానికి చీఫ్ ఇంజినీర్ తీవ్ర ప్రయత్నం చేశారు. యాత్రికులకు తాను వాటర్ బాటిల్స్ సరఫరా చేయాల్సి ఉంటుందని, దసరా ఉత్సవాల విధులను నిర్వర్తించాల్సి ఉందని పోలీసు అధికారులను బతిమలాడాల్సిన పరిస్థితి వచ్చినా... తమకు తెలియదని, ఉన్నతాధికారులిచ్చిన ఆదేశాలను పాటించడమే తమ కర్తవ్యం అన్నట్లుగా వ్యవహరించడంతో చేసేది లేక చీఫ్ ఇంజినీర్ ఆర్టీసి బస్టాండ్ వైపు నుంచి తీవ్రమైన ట్రాఫిక్‌లో అతి కష్టంపై దసరా ఉత్సవాల విధుల్లోకి చేరుకోవాల్సి వచ్చింది. ఇదే రీతిలో విఎంసి స్టాఫ్‌ను, మహిళా ఉద్యోగులను సైతం పోలీసు కంట్రోల్ రూమ్ వద్ద పోలీసు అధికారులు నిలుపుదల చేయడంతో చేసేది లేక తీవ్రమైన ట్రాఫిక్ మధ్యలో ఆర్టీసి బస్టాండ్ వైపు నుంచి విఎంసికి

చేరుకోవాల్సి వచ్చింది. కృష్ణలంక హైవే, దుర్గగుడి ఫ్లైఓవర్, దుర్గగుడి దగువన పరిసర ప్రాంతాలు, గద్దబొమ్మ సెంటర్, వినాయకుని గుడి, కాళేశ్వరరావు మార్కెట్, కుమ్మరపాలెం సెంటర్, చిట్టినగర్ పరిసర ప్రాంతాలన్నీ తరలివచ్చిన లక్షలాది మంది యాత్రికులతో కిక్కిరిసిపోయింది. ఒక వైపున రాకపోకలకు ద్విచక్రవాహనాలను సైతం నిలుపుదల చేశారు. ద్విచక్రవాహనాలపై దుర్గగుడికి వెళ్లడానికి వచ్చిన వారందరూ రాజీవ్‌గాంధీ పార్కు ఎదురు ప్రధాన రహదారి పక్కన పార్కింగ్ చేసి, కాలినడకన తీవ్రమైన ఎండల్లో వెళ్లలేక తీవ్ర అవస్థలు పడ్డారు. అలాగే భారీ సంఖ్యలో తరలి వచ్చిన యాత్రికులను నియంత్రించే పేరుతో విఎంసి కార్యాయం ఎదురు (ఫ్లైఓవర్ కింద) రోప్‌పార్టీ సాయంతో నిలుపుదల చేసి, విడతల వారీగా దుర్గగుడిపైకి పోలీసు అధికారులు పంపించే క్రమంలో గంటల తరబడి అక్కడే నిరీక్షించాల్సి రావడంతో పిల్లలు, వృద్ధులు, మహిళలు నీరశించి తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

బాధితులను పరామర్శిస్తున్న అధికారులు

ఇంటింటికి తిరిగి అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

అతిసార రోగులకు వైద్య పరీక్షలు

- మంచినీటి నాణ్యతను పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ 8 ,9 వార్డులలో పదిమందికి డయేరియా సోకినట్లు పత్రికలలో వార్తలు రావడంతో హుటాహుటిన ఉన్నతాధికారులు అవనిగడ్డకు తరలివచ్చారు. సోమవారం డిఎంహెచ్ఒ ఏ వెంకట్రావు, ఐడిఎస్‌పి స్టేట్ ఆఫీసర్ డాక్టర్ పద్మజ, డి సి హెచ్ శేష్ కుమార్‌తో పాటు పలువురు అధికారులు తరలివచ్చి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. సోమవారం తాజాగా కొత్త కేసులు ఏవి రానప్పటికీ చికిత్స పొందు తున్న వారిలో ఆరుగురు రోగులను డిశ్చార్జ్ చేసినట్లు అధికారులు తెలిపారు. కాగా 8వ వార్డులో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా వేకునూరు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ రాహుల్ ప్రభాకర్, డాక్టర్ మహేష్ లు వైద్య సేవలు అందించారు. కాగా వైద్యాధికారులు 8వ వార్డులో పర్యటించి డయేరియాకు గురైన రోగుల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించడంతోపాటు వారు ఎందుకు డయేరియాకు గురయ్యారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతం అంతా గ్రామపంచాయతీ వారు బ్లీచింగ్ చల్లి శానిటేషన్ నిర్వహించడంతోపాటు రోడ్లపై మురుగునీరు ప్రవహించకుండా చర్యలు చేపట్టారు. అందరూ నీటిని కాచుకొని చల్లార్చి తాగాలని సూచించారు. అదేవిధంగా తాగునీటిని పరిశుభ్రం చేసేందుకు ప్రతి ఇంటికి టాబ్లెట్లు అందజేశారు. వేకనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రాహుల్ ప్రభాకర్ తో పాటు సూపర్వైజర్ కేటీ రామారావు సిబ్బందితో కలిసి ఆ ప్రాంతం లో ఇంటింటా సర్వే నిర్వహించారు. ఎక్కడ ఏ ఇంట్లోనూ డయేరియా లక్షణాలు కలిగిన రోగులు లేరని ప్రకటించారు.ఈనెల 22 నుండి డయేరియా కేసులు బయటపడితే పేపర్లో వచ్చే వరకు సంబంధిత అధికారులు స్పందించకపోవడం విచారకరం.

మంచినీటి నాణ్యతను పరిశీలించిన పంచాయతీరాజ్ ,ఆర్‌బ్ల్యూఎస్ అధికారులు

అవనిగడ్డలో వివిధ ప్రాంతాలలో డయేరియా సోకినట్లు వార్తలు రావడంతో పంచాయతీ, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అవనిగడ్డకు చేరుకొని పంచాయతీ ఆధ్వర్యంలో సరఫరా చేస్తున్న మంచినీటిని, అదేవిధంగా ప్రైవేటుగా నిర్వహిస్తున్న ఆర్వో ప్లాంట్లను ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ సోమశేఖర్ డిఎల్పిఒ రసావుల్లా ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా 8,9 వార్డులకు డైరెక్ట్ పంపింగ్ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిని మధ్యలో జాయింట్ల వద్ద నీటిని సేకరించి ల్యాబ్ కు పంపినట్లు తెలిపారు. అదేవిధంగా అవనిగడ్డలో 11 ఆరో ప్లాంట్లు ద్వారా తాగునీరు విక్రయాలు జరుగుతుండగా ఆరో ప్లాంట్లలోని నీటిని కూడా సేకరించి ల్యాబ్ కు పంపినట్లు తెలిపారు. ల్యాబ్ రిపోర్టు వచ్చేంత వరకు పంచాయతీ నీటి సరఫరాను కొనసాగించరాదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి సాయిబాబు, పంచాయతీరాజ్ అధికారి ఎంపీడీవో ఎం. మరియా దేవి తదితరులు పాల్గొన్నారు.

జీవన ఎరువుల ప్రాముఖ్యతపై అవగాహన

ప్రజాశక్తి-మొవ్వ : ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటశాల, సమన్వ యకర్త డా.డి. సుధారాణి ఆధ్వర్యంలో కాజ గ్రామంలో జీవన ఎరువులు - వ్యవసాయంలో వాటి ప్రాముఖ్యత గురించి రైతులకు శిక్షణ సోమవారం నిర్వహించారు. ఇందులో బాగంగ వ్యవసాయంలో అధిక మొత్తంలో రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకం వలన భూమిలోపల, ఉపరితలంపై ఉన్న పర్యావరణం కాలుష్యం అవ్వడమేకాకుండా రైతులకు పెట్టుబడి వ్యయం ఎక్కువవుతోందని ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.డి. సుధా రాణి తెలిపారు. అనంతరం అజోల్లా తయారీ విధానం, నీమాస్త్రం తయారీ నైపుణ్యత శిక్షణ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె శాస్త్రవేత్త, డా. యం. వెంకట లక్ష్మి (సస్య పోషణ), విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు కిట్లు పంపిణీ

కిట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-పామర్రు : నిరంతరం పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమయ్యే కార్మికుల ఆరోగ్య భద్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గుడివాడ డిఎల్పిఒ పి.సంపత్ కుమారి పేర్కొన్నారు. పామర్రు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో సోమవారం స్వచ్ఛతహి సేవ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గంలోని అన్ని గ్రామ పంచాయతీల పారిశుద్ధ్య కార్మికులు 525 మందికి దుస్తులు, సానిటరీ కిట్లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశు ద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ఆరోగ్యం పట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని సూచించారు. డిప్యూటీ ఎంపీడీవో స్నేహలత, అడ్మినిస్ట్రేషన్ అధికారి తుంగల మారుతిప్రసాద్, పంచాయతీ కార్యదర్శులుఅబ్దుల్ సలీం,పద్మశ్రీ వేణి పాల్గొన్నారు.

వైభవంగా దసరా మహోత్సవాలు

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం, పెదకళ్ళేపల్లి గ్రామంలోని దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి దసరా శరన్నవరాత్రి మహోత్స వాలు వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారు శ్రీ సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మహోత్సవాలకు అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారిని, అమ్మవార్లను దర్శించుకున్నారు. మండలి బుద్ధ ప్రసాద్ కుటుంబ సభ్యులను ఆలయ సూపర్డెంట్ అచ్యుత మధుసూదన్ రావు ఆలయ మర్యాదలతో సత్కరించి, స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అంద జేశారు. తోట చెన్నకేశవ, దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మొవ్వ : దసరా శరన్నవరాత్రి మహోత్స వాలలో భాగంగా 8వరోజైన మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ బాలా త్రిపుర సుందరి అమ్మవారు చదువుల తల్లి(సరస్వతీ దేవి)గా దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం సందర్భంగా భక్తులతో ఆలయం సందడిగా మారింది. దేవాలయంలో పలువురు పిల్లలకు పుస్తకాలు పెన్సిళ్లు,పెన్నులు పంపిణీ చేశారు. అలాగే చండీ హెూమం నిర్వహించారు.

సరస్వతీ దేవిగా దర్శనమిచ్చిన కొండలమ్మ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : దసరా నవరాత్రుల్లో భాగంగా మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ తల్లి, అంగలూరు శ్రీ జ్ఞానసాయి మందిరంలో అమ్మవారు, కౌతవరం శ్రీ గంగా పార్వతీ సమేత గౌతమేశ్వరా లయంలో అమ్మవారు సరస్వతీ దేవిగాను, డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వరుని ఆలయంలో అమ్మవారు శ్రీ విద్యాలక్ష్మీ దేవిగాను సోమవారం భక్తులకు దర్శన మిచ్చారు. విశేషాభిషేకాలను అందుకున్న అమ్మవార్లను భక్తులు దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అలాగే విద్యార్థులు భారీసంఖ్యలో విచ్చేసి తమ విద్యాభివద్ధికై అమ్మవారికి సామూహిక పూజలను చేశారు. విద్యార్థులకు ఈఓ కొండలరావు నోట్ బుక్స్, స్టేషనరీని పంపిణీ చేశారు.

కొండలమ్మ దేవస్థానంలో పాల్గొన్న భక్తులు

అన్నసమారాధనకు రూ.1.50లక్షల విరాళం : శ్రీ కొండ లమ్మ అమ్మవారి సన్నిధిలో నిర్వహి స్తున్న అన్నసమా రాధనకు భక్తుల నుంచి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. మోపిదేవి మండలం ఓ.కొత్త పాలెంకు చెందిన పి.వెంకటేశ్వ రరావు రూ.80వేలు, రవికుమార్ షర్మిలా దేవి దంపతులు రూ.20,116, శ్రీనివాసరావు రూ.50,021 విరాళాలను అమ్మవారికి సమర్పించారని ఆలయ ఈఓ ఆకుల కొండలరావు, ధర్మ కర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు సోమవారం తెలిపారు.

నాటక రంగానికి జీవం : శ్రీ కొండలమ్మ గుడి వంటి దేవస్థానాల్లో నాటకాలకు పెద్దపీట వేస్తున్న పాలకవర్గాలు ఆ రంగానికి జీవం పోస్తున్నాయని శ్రీ కొండలమ్మ ఆలయ మాజీ చైర్మన్ బెల్లంకొండ ఏడుకొండలు కొనియాడారు.కొండలమ్మ అమ్మ వారి సన్నిధిలో రాజమహేంద్రవరం శ్రీ బాల రాజేశ్వరి కూచిపూడి నత్యాలయం వారిచే కూచిపూడి నత్య ప్రదర్శన, బాల నాగమ్మ నాటకం, శ్రీ మద్విరాట్ పోతు లూరి వీర బ్రహ్మం జీవిత చరిత్ర (పూర్తి నాటకం) భక్తుల్ని ఆకట్టు కున్నాయి. ఈ సందర్భంగా నూతన ఆలయ చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావును దుశ్శాలువాలతో మాజీ చైర్మన్ ఏడుకొండలుతో పాటు మన్నెం నరసింహారావు, చిట్టిబొమ్మ నరసింహారావు, పరసా పోతురాజు ఘనంగా సన్మానించారు. **ప్రజాశక్తి-గుడివాడ** : విజయదశమిని పురస్కరించుకుని దేవి శరన్నవరాత్ర మహోత్సవాల 8వ రోజు సోమవారం అమ్మవారి దేవాలయాలు భక్తులతో కళకళలాడుతున్నాయి. స్థానిక బంటుమిల్లి రోడ్‌లో ఉన్న శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానంలో అమ్మవారు శ్రీసరస్వతిదేవి అవతారంలో దర్శినమిచ్చారు. ఉత్సవ కమిటి చైర్మన్ పట్టపు చిన్న, కమిటి సభ్యులు, కార్యనిర్వహాణాధికారి గోపాలరావుల నేతృత్వంలో అమ్మవార్కి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అలాగే స్థానిక గౌరీశంకరపురంలో ఉన్న గౌరీశంకర స్వామి వారి దేవస్థానంలో సరస్వతి దేవిగా భక్తులకు దర్శినమిచ్చారు. దేవస్థాన కమిటి చైర్మన్ నెరుసు బోసు, ఇఓ కందుల వెణుగోపాలరావు, పట్టణ ప్రముఖులు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. అలాగే గుడివాడలో ఉన్న వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో శ్రీసరస్వతిదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. కమిటి చైర్మన్ అంగడాల సతీష్, కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ చల్లపల్లి సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-చల్లపల్లి : గ్రామ పరిశుభ్రత కోసం పదేళ్లుగా నిర్విరామంగా నిస్వార్థంగా స్వచ్ఛ చల్లపల్లి సేవ నిర్వహించడం స్ఫూర్తిదాయకమని, చల్లపల్లిలో జరుగుతున్న స్వచ్ఛ ఉద్యమం దేశానికి ఆదర్శమని ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ గోపాల శివ నారాయణ అన్నారు. సోమవారం 3606వ రోజు స్వచ్ఛ సేవలో డాక్టర్ శివన్నారాయణ పాల్గొన్నారు. తెల్లవారుజామునే కార్యకర్త లతో కలిసి స్వచ్ఛ సేవలు అందించి కార్యకర్తలతో మాట్లాడారు. వైద్య రంగంలో ఆదర్శమైన డాక్టర్ డి ఆర్ కె ప్రసాద్ పద్మావతి దంపతులు నేతత్వంలో స్వచ్ఛ కార్యకర్తలు లాభాపేక్ష లేకుండా స్వచ్ఛ సేవలు అందించటం ఆసామాన్యమని అన్నారు.

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ప్రజాశక్తి-మొవ్వ: గర్భిణులు, బాలింతలకు ప్రీస్కూల్ పిల్లలకు బలవర్ధకమైన ఆహారం అందించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఎంపీడీవో దయాల సుహాసిని పేర్కొన్నారు. మండల కేంద్రమైన మొవ్వ ఐసిడిఎస్ ప్రాజెక్టులో సోమవారం మండల స్థాయిలో సోమవారం పోషణ మహెూత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ పిల్లలకి నూనె వాడకం తగ్గించితే స్థూలకాయాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించ వచ్చునని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయంలో అంగ న్వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన పోషకాహారాల స్టాల్ పరిశీలించి అభినందించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ ఎస్ ప్రసన్న విశ్వనాథ అధ్యక్షత వహించిన ఎంపీపీ కొండేటి ఇందిర, ఎంఈఓ-2 కే శ్రీలక్ష్మి, పీ.హెచ్.ఎన్. డి శ్రీలక్ష్మి, ఆర్ఐ విజయ్ దుర్గ పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉంటాం : వీరంకి

మాట్లాడుతూ వీరంకి వెంకట గురుమూర్తి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : కృష్ణా నదికి వచ్చిన భారీ వరదల కారణంగా పంట లు నష్టపోయిన ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగ కుండా కూటమి ప్రభు త్వం చర్యలు తీసుకుం టుందని, రైతులు ఆందోళన పడాల్సిన పనిలేదని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. సోమవారం పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార యంత్రాంగంతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని, ఏ ఒక్కరికి ఇబ్బంది కలగకుండా ఇప్పటికే మరబోటులను, ఎన్ డి ఆర్ ఎఫ్ టీమ్‌లను సిద్ధం చేశారని , లంక గ్రామాల్లో ఉన్నటువంటి పశు వులు ఎడ్లు, గొర్రెలను తరలించామని చెప్పారు. వరద ప్రవాహం తగ్గిన తరువాత లోతట్టు భూములలో ఏదైనా పంటలకు నష్టం జరిగితే ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం నాయకులు నక్కలపూడి మురళి, ఎం ఎం దౌల,వల్లూరు రాంబాబు, గొరిపర్తి శ్రీనివాసరావు, ఉయ్యూరు చిట్టిబాబు, ఎండి ఇర్ఫాన్ అబ్దుల్ సలాం, బుడే పాల్గొన్నారు.

జిఎస్‌టిపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కేంద్ర ప్రభుత్వం సూపర్ జీఎస్టీతో సూపర్ సేవింగ్స్ ను అందిస్తోందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కలెక్టరేట్ ప్రాంగణంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జీఎస్టీ 2.0 సంస్కరణల ద్విచక్ర వాహన అవగాహన ర్యాలీని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ తో కలిసి ప్రారంభించారు. జిల్లా రవాణా అధికారి ఎస్‌యు ఎస్ ఎస్ శ్రీనివాస్, కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ రాంబాబు, అసిస్టెంట్ కమిషనర్ సౌమ్య, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ రమణకుమారి పాల్గొన్నారు .**ప్రజాశక్తి పామర్రు** : పామర్రులో జీఎస్టీపై అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగాజిఎస్టి నోడల్ అధికారి సలాం మాట్లాడారు. ఎంపీడీవో కాంత్రా జ్యోతి, డిప్యూటీ ఇన్చార్జి ఎంపీడీవో స్నేహలత, పరిపాలన అధికారి టి.మారుతి ప్రసాద్, జీఎస్టీ ఛాంపియన్లు స్వాతి, ఉదయలక్ష్మి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడివాడ** : స్థానిక బస్సుసాండు సమీపంలో రవాణ, వాణిజ్య, పోలీసు శాఖల సంయుక్త అధ్వర్యంలో జిఎస్‌టి తగ్గడం వల్ల జరిగిన లాభలపై వాహనదారులకు అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు. వాణిజ్య పన్నుల శాఖ డిప్యూటి అసిసెంట్ కమిషనర్లు ఎం.సునీత, రంగమణి, రవాణ శాఖ వెహిల్ ఇన్స్‌పెక్టర్ ఎం.సంగీతరావు, ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజులు జిఎస్‌టిపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు.

సిఐటియు మహాసభను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-జి.కొండూరు (మైలవరం): వచ్చే నెల 12, 13 తేదీల్లో కొండపల్లిలో జరగనున్న సిఐటియు ఎన్టీఆర్ జిల్లా 12వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ సుధాకర్ కార్మికులకు పిలుపునిచ్చారు. మైలవరంలోని స్థానిక సిఐటియు కార్యాలయంలో జిల్లా మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మహాసభలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించనున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను హరిస్తూ తీసుకొస్తున్న నూతన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కార్యచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముఠావర్కర్ సీనియర్ నాయకులు తిరుపతిరావు మహేశ్వరరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు తోడ్పాటు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని స్థానిక ఉక్కు కళా వేదికలో సోమవారం లోక్ కల్యాణ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ మట్లాడుతూ చిరు వ్యాపారులు అభివృద్ధి చెందాలనే సంకల్పంతో లోక్ కల్యాణ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ద్వారా అర్హత కలిగిన చిరు వ్యాపారులకు 15 వేల నుండి 50 వేల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలు అందజేయనున్నట్లు తెలిపారు. సులభమైన వాయిదాల రూపంలో తిరిగి చెల్లించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మెప్మా పిడి వెంకట కృష్ణప్రసాద్, టీఎల్ఎఫ్ ప్రెసిడెంట్ నజీమూన్, మున్సిపల్ కమిషనర్ తులసి వెంకట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు మునగకుండా శాశ్వత పరిష్కారం చూపాలి

కృష్ణానది పరీవాహక ప్రాంతాల్లో సిపిఎం నాయకుల పర్యటన

ఇళ్లలోకి వచ్చిన నీటిని పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-విజయవాడ: రిటైనింగ్ వాల్ ప్రక్కన ఊట ఏర్పడకుండా, ఇళ్లు మునగకుండా ప్రభుత్వం, కార్పొరేషన్, ఇరిగేషన్ శాఖలు శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం రాష్ట కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పేర్కొన్నారు. కష్ణానది పరివాహక ప్రాంతం రామలింగేశ్వర నగర్, తారక రామానగర్, కృష్ణలంక, రణధీవే నగర్‌లలో సిపిఎం తూర్పు సిటీ కమిటీ కార్యదర్శి పి కృష్ణ, ఇతర నాయకులతో కలిసి బాబూరావు సోమవారం పర్యటించి మునిగిన ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ రిటైనింగ్ వాల్ వల్ల కృష్ణా నదికి రెండు మూడు పర్యాయాలు వరద వచ్చినా ఇళ్లు మునగకుండా అడ్డుకోగలిగిందన్నారు. కానీ రిటైనింగ్ వాల్ పక్కన కష్ణా నది ఊట రూపంలో ఇళ్లను ముంచుతూ నీరు చేరుతుందన్నారు. కష్ణలంక రణదివే నగర్ నుండి రామలింగేశ్వరనగర్ గాంధీ కాలనీ వరకు ఈ సమస్య ఉందన్నారు. సంవత్సర కాలంలో మూడు సార్లు ఇళ్లు నీట మునిగి నష్టపోయారని, కష్ణా నదికి వరద ప్రవాహం పెరుగుతున్న కొద్ది ఈ సమస్య పునరావృత్తం అవుతుందన్నారు. ఇళ్లు నీట మునిగిన సందర్భంలో ఇళ్లు ఖాళీ చేసి ఇతర ప్రాంతాల్లో అద్దెలకు వెళుతున్నారని, సామాన్లు మునిగి నష్టపోతున్నారని అన్నారు. ఊట నీరు చేరుతున్న ప్రాంతంలో తక్కువ కెపాసిటీ మోటార్లు పెట్టి నీటిని తోడుతున్నారని, కానీ వచ్చే వరద ప్రవాహం దాటిని తట్టుకుని నీటిని పూర్తిగా తోడే సామర్థ్యం వీటికి లేదని, ఎక్కువ మోటార్లు, కెపాసిటీ పెంచి వేగంగా నీటిని తోడే విధముగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రామలింగేశ్వర నగర్‌లో రిటైనింగ్ వాల్ ఎత్తు తక్కువ ఉన్న చోట ఎత్తు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు కోరాడ రమణ, నాయకులు నాగేశ్వరరావు, జి.కె.ప్రసాద్, వై.కష్ణ, ఆదమ్, కోటి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: దసరా నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని శ్రీ వెండి మహాలక్ష్మి అమ్మవారి దేవాలయలో సరస్వతి అలంకారంలో ఉన్న అమ్మవారిని ఎమ్మెల్యే

శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), శ్రీదేవి (అమ్మాజీ) దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం ఆలయ ప్రతినిధులు అమ్మవారి జ్ఞాపిక, శేష వస్త్రాన్ని, ప్రసాదాలను అందజేశారు. **వత్సవాయి:** పెనుగంచిప్రోలులో దేవీ నవరాత్రుల సందర్భంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో సరస్వతీ పూజ, అక్షరాభ్యాసం నిర్వహించినట్లు ఆలయ ఈవో కిషోర్‌కుమార్ తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

చిట్టినగర్‌లో సరస్వతీ దేవి అలంకారం

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: దసరా ఉత్సవాల సందర్భంగా చిట్టినగర్‌లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని సోమవారం మూలా నక్షత్రం సందర్భంగా శ్రీ సరస్వతీ దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు ప్రజలకు ఇబ్బంది కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ప్రతిరోజూ సాయంత్రం జరిగే సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకుంటున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ, సహాయ కార్యదర్శి పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), కమిటీ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, కామందుల నరసింహారావు, మజ్జి శ్రీనివాసరావు, మజ్జి ఈశ్వరరావు, పోతిన వెంకట ధర్మారావు, పిళ్ళా విజయ్ కుమార్, తమ్మిన సూర్యకుమారి, తొత్తడి భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీవనశైలిలో యోగా సాధన కీలకం : మంత్రి కొల్లు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: యోగాను జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. విజయవాడ పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న 6వ జాతీయ జూనియర్, సీనియర్-సి యోగాసన ఛాంపియన్ షిప్‌ను సోమవారం సందర్శించి విజేతలకు పతకాలు బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యోగాతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందన్నారు. రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ సంఘం గౌరవాధ్యక్షుడు గొట్టిపాటి వెంకట రామకృష్ణప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విశాఖలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని స్ఫూర్తిగా తీసుకొని విజయవాడలో జాతీయ స్థాయి పోటీలు నిర్వహించడం శుభపరిణామమన్నారు. ఈ పోటీల ద్వారా అమరావతి ఖ్యాతి మరింత పెరిగిందన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పోటీలను ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ సంఘం అధ్యక్షురాలు ఎ.రాధిక, ఉపాధ్యక్షుడు రాజశేఖరరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.ప్రేమ్‌కుమార్, ఎన్‌టీఆర్ జిల్లా యోగాసన సంఘం అధ్యక్షుడు కొంగర సాయి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్-సి విజేతల వివరాలు

హ్యాండ్ బ్యాలెన్స్ మహిళల వ్యక్తిగత విభాగంలో పి.ప్రసూన (ఆంధ్రప్రదేశ్), ఆష్మా దాస్ (పశ్చిమ బెంగాల్), పంపం దేవి (గోవా), పురుషుల వ్యక్తిగత విభాగంలో ఇంద్రజీత్ (ఏపీఎస్ సీబీ), వినాయక్ ఎం.కొంగి (కర్ణాటక), తన్మే అధికారి (ఉత్తరాఖండ్), బ్యాక్ బెండింగ్ మహిళల వ్యక్తిగత విభాగంలో అర్చన కవాటేకర్ (మహారాష్ట్ర), బిన్నీ కుమారి బాల (బీహార్), శీతల బైస్య (అస్సాం), పురుషులు వ్యక్తిగత విభాగంలో అయ్యంపిళ్ళై (తమిళనాడు), బీరేంద్రకుమార్ యాదవ్ (హరియాణ), రాహుల్ శాండోర్ (మహారాష్ట్ర) ఒక్కో విభాగంలో వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.